# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎపిడిఎంపి - గుంటూరు

**విషయం:** ఎపిడిఎంపి ధర ఒప్పందంలో మేత విత్తనాల సేకరణ విధానం – మార్గదర్శకాలను పంచుకోవటం గురించి

**సూచికలు:**

1. ఎజిసిఒ2-34032/3/2019 ఈ కార్యాలయంలో 30-1-2019లో రూపొందించిన ఎపిడిఎంపి - ఎస్ఇసి-ఎజిఆర్‌హెచ్ఇడి.
2. జి.ఓ.ఆర్‌టి.నెం.154, పశు సంవర్ధక శాఖ, పాల కేంద్రాలు, చేపల (ఎఎహెచ్.ఐ.) అభివృద్ధి సంస్థ తేది06-06-2017.
3. ఎహెచ్‌డిడి, ఎఫ్ (ఎహెచ్ఐ) సంస్థలు 20-12-2018న రూపొందించిన ఉత్తరువు నెం. 707868/ఎహెచ్.1 (3)/ 2018.

ఎపిడిఎంపి ప్రాజెక్టు ఉమ్మడి భూములలో మేతగడ్డి ఉత్పత్తి మీద దృష్టి కేంద్రీకరించిందని ఎల్ఎఫ్ఎ/ఎఫ్ఎ/ (ఎఫ్‌పిఒ)లకు తెలియ చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతికూల పరిస్థితులలో మేత కొరత లేకుండా చూడటం దీని ఉద్దేశ్యం.

ప్రభుత్వం ఆమోదించిన ధరకు వివిధ రకాలైన మేత విత్తనాలకు టెండర్స్‌లో పొందుపరిచిన నిబంధనలు పాటించే సంస్థల వివరాలు పొందుపరచాలి.

ఈ ధర ఒప్పందం 30-01-2020 వరకు వర్తిస్తుంది. ఒకవేళ ఈ కాల పరిమితి పొడిగించవలసి వస్తే ఇరుపార్టీల ఆమోదంతో జరుగుతుంది.

### ఈ కార్యక్రమ పరిధి

వ్యక్తిగత రైతులు, రైతుల కోసం పనిచేసే సంస్థలు, స్థానిక సంస్థలు దీనిద్వారా లబ్ధి పొందవచ్చు.

| క్ర.సం. | రకాలు | ప్రతిపాదిత రకాలు |
|---|---|---|
| 1 | మేత రకాలు | సిఎస్‌హెచ్-24 ఎంఎఫ్ (ఎల్ఒడబ్లు హెచ్‌సిఎన్), జొన్న, మొక్కజొన్న, స్టైలోహెమటా |
| 2 | పశుగ్రాస చెట్లు | సుబాబులు, అవిశ తదితరమైనవి |

* ఈ గడ్డి విత్తన రకాలు ఆయా ప్రాంతాల వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా స్టైలోహెమటా విత్తనాలు నీటి ఎద్దడిని తట్టుకొని పెరుగుతాయి. ఇది మేకలు, గొర్రెల మేతకు అనువైంది. ఈ రకం ఉమ్మడి లేక ప్రభుత్వ భూములలో గడ్డి అభివృద్ధికి అనుకూలంగా ఉంటుంది.
* మిగిలిన రకాలైన మొక్కజొన్న, సజ్జ, లుసెర్నె గడ్డి రకం నీటివసతి ఉన్న ప్రాంతంలో బాగా ఎదుగుతుంది.
* అవిశ సుబాబులు వంటి పశుగ్రాస మొక్కలను పెంచటం వలన ప్రతికూల పరిస్థితులలో గొర్రెలు, మేకలకు మేతగా ఉపయోగపడతాయి.

### సహాయ స్థాయి

* క్లస్టర్ ప్రాంతంలోని రైతులకు 85 శాతం రాయితీతో మిగిలిన 15 శాతాన్ని వారే పెట్టుకునే విధంగా మేత విత్తనాల పంపిణీ సంస్థ నిర్ణయించిన నిబంధనల ప్రకారం ఉంటుంది. గడ్డి ఉత్పత్తి కోసం ఉమ్మడి, స్థానిక భూములు అంటే

ఎండిపోయిన చెరువులలో సాగుకు ఉచితంగా పంపిణీ చేస్తారు.

* డిపిఎంయు/ఎల్ఎఫ్ఏ/ఎఫ్పిఓలు సూచించిన ప్రకారం గడ్డి విత్తన రకాలు, పరిమాణం సేకరించాలి. 2019-20 వార్షిక బడ్జెట్ ప్రణాళికలో కేటాయించిన మేరకే ఈ సేకరణ ఉండాలి.
* ఇండెంట్లు పెట్టడం
* ఎఫ్పిఓలు గడ్డి విత్తనాల ధరలను స్థానిక మార్కెట్లతో పోల్చుకొని నిర్ణయించాలి. అవసరమైన విత్తనాలను ఒప్పందం కుదుర్చుకున్న సంస్థల నుంచి సేకరించాలి.
* ఎఫ్పిఓలు బైట సంస్థల నుంచి కొనుగోలు చేసేముందు మంచి మొలక శాతం, స్వచ్ఛత నాణ్యత కలిగి తడిలేని రకాలను ఎంచుకోవాలి.
* ఎఫ్పిఓలు అవసరాన్ని బట్టి ధర ఒప్పందం కుదుర్చుకొన్న సంస్థలకు ఇండెంట్లు జారీ చేయాలి.
* కనీసం 0.5 నుండి 2 మెట్రిక్ టన్నుల పరిమాణంలో ఇండెంట్లు ఉంచి సరఫరా క్లిక్ సెంటర్లు, ఎఫ్పిఓలు ఎన్నుకొన్న ప్రదేశాలకు చేరే విధంగా చూసుకోవాలి. అవసరాన్ని బట్టి చేరవలసిన ప్రదేశాల వివరాలను సరఫరా దారులతో చర్చించాలి.
* సంబంధిత అధికారులు/ఎఫ్పిఓలు విత్తన సరఫరాను దించవలసిన ప్రదేశాల ఆధారంగా మార్గాన్ని పంపిణీ సంస్థలకు వివరించడంలో జాగ్రత్త తీసుకోవాలి. ఎన్నుకున్న ప్రతి ప్రదేశంలో 0.5 నుండి 2 మెట్రిక్ టన్నులను నిలవ ఉంచి పంపిణీకి సిద్ధంగా ఉండేలా చూసుకోవాలి.
* **అంగీకరించిన తరువాత:** ధర ఒప్పందంలో మిగిలిన పది శాతం ఆమోద పత్రం పొందిన 30 రోజుల లోపల అందించాలి.
* ఒప్పంద సంస్థల విత్తన ధరలు తక్కువగా ఉండేటట్లు చూడాలి. ఇంతకంటే తక్కువ ధరలకు ఆ సంస్థలు ఇంకెవరికీ సరఫరా చేయకూడదు.
* ఒకవేళ ఎవైనా ఒప్పంద సంస్థలు ఒప్పంద కాలంలో ఎక్కడైనా తక్కువ ధరలకు ఇస్తున్నట్లు తెలిస్తే వెంటనే ఎఫ్పిఓలు పిడి, ఎపిడిఎంపి గుంటూరు వారికి తెలియచేసి తగిన చర్యలు తీసుకోవాలి.
* గడ్డి విత్తనాల సరఫరాకు, బీమా కోసం ఎపిడిఎంపి/సంబంధిత అధికారి నుంచి ఎలాంటి చెల్లింపులు ఉండవు.
* ఎపిడిఎంపి నిర్ణయం ప్రకారం రైతుల నుండి రాయితీపోగా మిగిలిన ధరను మాత్రమే ఎఫ్పిఓలు తీసుకోవాలి. ఇది కాకుండా రైతుల మీద ఎలాంటి భారాన్ని వేయకూడదు.
* ఎడబ్ల్యుపి& బి 2019-20 ప్రకారం గడ్డి విత్తనాలను 85 శాతం రాయితీ కింద రైతులకు అందిస్తే మిగిలిన 15 శాతం వాళ్ళు పెట్టుకుంటారు. ఉమ్మడి, స్థానిక భూములలో అంటే ఎండిపోయిన చెరువులలో సాగుకు విత్తనాలను ఉచితంగా ఇస్తారు.

**సరఫరా నిబంధనలు**

* ఇండెంట్లు పెట్టిన పది రోజులలో కావలసిన గడ్డి విత్తనాలు ఒప్పంద సంస్థలు పంపించాలి. అలా చేయలేకపోతే ఆర్డరు రద్దు అవుతుంది. అటువంటి ఆమోద సంస్థలను నిషేధ సంస్థలుగా భావించి చర్య తీసుకుంటారు.
* 3/5/20 కేజీల ప్యాకెట్లను హెచ్డిపిఇ సంచులలో పంపాలి.

* విత్తనాల నాణ్యత వివరాలను ప్యాకెట్లపైన అందించాలి.
* సరైన నాణ్యత, బరువు మూడు కాపీల ఇన్‌వాయిస్ లేకుండా అందిన విత్తనాలను సంబంధిత అధికారి/ ఎఫ్‌పిఓలు ఆమోదించకూడదు.
* ఒప్పంద సంస్థలు కావలసిన నాణ్యత/పరిమాణం, సరైన ఇన్‌వాయిస్ లేకుండా సరఫరా చేయకూడదు. ప్రమాణాలు పాటించని సంస్థల సరఫరాను తిరిగి పంపే అధికారం ప్రాజెక్టు అధికారి ఎపిడిఎంపి గుంటూరు/ సంబంధిత అధికారికి ఉంది. తిరస్కరించిన పరిమాణాలను ఆయా సంస్థలు (వారి సొంత ఖర్చులతో) వేరే మంచి విత్తనాలతో తిరిగి సరఫరా చేయాలి. ప్రమాణాలు పాటించని సంస్థలపై తగిన చర్యలు తీసుకుంటారు.
* ఒప్పంద సంస్థలు ఇన్‌వాయిస్ (సరుకుల జాబితా) చూపిన సరఫరాను చేర్చే క్రమంలో ఏదైనా తగ్గితే వాటిని తిరిగి ఖచ్చితంగా పంపాలి. ఆ తరువాతనే అటువంటి సరుకులకు చెల్లింపులు జరుగుతాయి.

**తనిఖీ, నమూనా పరీక్ష**

* ఒప్పంద సంస్థలు ప్రతి సరఫరా సరుకుల మీద విత్తన విశ్లేషణ, ధృవీకరణ పత్రాన్ని జరపరచాలి. అలా లేని పక్షంలో సరకు రవాణా రద్దు చేస్తారు.
* ఎఫ్‌పిఓ ప్రతి బ్యాచ్ గడ్డి విత్తనాల నుండి నమూనాలు సేకరించి వ్యవసాయ శాఖలోని పరీక్షా కేంద్రాలకు పంపి వాటి నాణ్యతను తనిఖీ చేయించాలి.

**గడ్డి విత్తన నమూనాల సేకరణ, విశ్లేషణ**

1. సరఫరాదారులు ప్రతి 500 మెట్రిక్ టన్నుల గడ్డి విత్తనాలకి ఒక నమూనాని తీసి దానికి ఒక బ్యాచ్ సంఖ్య ఇచ్చి నమూనాలను పంపించాలి.
2. సరఫరాదారులు తనిఖీ కేంద్రం నుండి సంతృప్తికరమైన ఫలితాలు పొందిన నిలవలకు బ్యాచ్ కోడ్‌ను ఇచ్చి వాటికి ఆన్‌లైన్ ద్వారా ఆమోదం పొందాలి.
3. మంచి నాణ్యత కలిగిన విత్తనాల వివరాలను గ్రామాలలో చూపించాలి. సరఫరాదారులు ఇచ్చిన గుర్తింపు సంఖ్య, బ్యాచ్ సంఖ్య వివరాలు కూడా పొందుపరచాలి.
4. సరఫరాదారు నాణ్యతా పరిశీలన కోసం అయ్యే ఖర్చులను భరించాలి.

**జరిమానాలు**

- గడ్డి విత్తనాల నమూనాలు నిర్ధారించిన లక్షణాలు కలిగి ఉండాలి. భారతీక కనీస విత్తన ధృవీకరణ ప్రమాణాలలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా సరఫరాదారుల గడ్డి విత్తనాలు ఉండాలి. ఆ విధంగా లేకపోతే వాటిని తిరస్కరించాలి.
- ఒకవేళ నిర్ధారిత సంస్థలు ధర ఒప్పందం కలిగి నిర్ణీత సమయంలో గడ్డి విత్తనాలు అందించలేకపోతే ఎపిడిఎంపి, గుంటూరు వారు బహిరంగ మార్కెట్ నుంచి కొనుగోలు చేయవచ్చు. ఇందుకు అయ్యే ఖర్చును ఆయా సంస్థల నుంచి రాబట్టుకోవాలి.

ఇన్‌వాయిస్‌లు

- నిర్ధారిత సంస్థలు గడ్డి విత్తనాలు అందించిన తరువాత 15 రోజుల లోపల మూడు కాపీల ఇన్‌వాయిస్‌లు పంపించాలి.
- నిర్ధారిత సంస్థ పంపిన గడ్డి విత్తనాల ధరల బిల్లులు (మూడు కాపీలు) సంబంధిత అధికారికి పంపించాలి. బిల్లు నకల్లను ఆమోదించకూడదు. సంబంధిత అధికారులు/ఎంపిడిఎంపి ప్రాజెక్టు డైరెక్టరు, గుంటూరు వారికి సంస్థల తప్పులకు జరిమానా విధించి బిల్లులోని డబ్బు తగ్గించే అధికారం ఉంది.

**చెల్లింపు విధానాలు**

* గడ్డి విత్తనాల పంపిణీ సంస్థలకు ఎలాంటి ముందస్తు చెల్లింపులు ఉండవు.
* ఎపిడిఎంపి ప్రాజెక్టులో పనిచేసే ఎఫ్‌పిఓలు ఈ కింది విధంగా చెల్లింపులు జరపాలి.

**సరఫరా అందినప్పుడు**

* ధర ఒప్పంద సంస్థలు విత్తనాల రసీదులు, జిసిసి క్లాజు 13లో పేర్కొన్న పత్రాలు అందుకున్న తరువాత ఒప్పంద ధరలో 90 శాతం చెల్లించాలి.
* గడ్డి విత్తనాల సరఫరా అందిన తేదీ నుండి 30 రోజులలో సదరు కంపెనీకి చెల్లించాలి.
* గడ్డి విత్తనాలు ఇన్‌వాయిస్‌తో పాటు అందుకొన్న తరువాత ఎస్‌పిఓలు నిలవలలో ఈ వివరాలు జోడించి వెంటనే ఎస్‌పిఎంయుకి ఒక కాపీ పంపాలి.
* రైతులకు గడ్డి విత్తనాలు అందించినప్పుడే రాయితీపోను మిగిలిన డబ్బును తీసుకోవాలి.
* గడ్డి విత్తనాలు లబ్ధిదారులకు అందించటానికి కావలసిన ఏర్పాట్లను ఎఫ్‌పిఓలు చేయాలి.
* గడ్డి విత్తనాలు వచ్చిన తరువాత ఎఫ్‌ఓలు వాటినుండి అక్కడక్కడ నమూనాలు తీసుకొని డిపిఓంయుకు పంపిస్తారు. వారు వ్యవసాయ శాఖలోని పరీక్షా కేంద్రాలకు పంపి వాటి నాణ్యతను తనిఖీ చేయిస్తారు.
* ఎపిడిఎంపి ప్రాజెక్టు పరిధిలో గడ్డి పెంచే ప్రదేశాలలో ఎఫ్‌పిఓలు చిన్న ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు ఈ కింది వివరాలతో ఏర్పాటు చేయాలి.

  1 రైతు పేరు:

  2 గడ్డి విత్తన రకం:

  3 సాగులో ఉన్న ఎకరాలు:

  4 సంస్థ పేరు:

* ఎఫ్‌పిఓలు లబ్ధిదారుల నుంచి రాయితీలేని 15 శాతం డబ్బును తీసుకొని ధర ఒప్పంద సంస్థలకు పూర్తి మొత్తాన్ని చెల్లించాలి. ఆ విషయాన్ని ఎస్‌పిఎంయుకు తెలియ చేయాలి.

ఎఫ్‌పిఓలు వినియోగ ధృవీకరణ పత్రం, ఖర్చు వివరాలు, సాధించిన పురోగతి కింద వివరించిన విధంగా సమర్పించాలి.

| క్ర.సం. | గడ్డి విత్తన రకం | సేకరించిన విత్తన పరిమాణం కేజీల్లో | కేజీ ధర | ఖర్చు పెట్టిన మొత్తం | సంస్థ భాగం (85 శాతం) రూ.ల్లో | లబ్ధిదారుల భాగం (15శాతం) రూ.ల్లో | లబ్దిపొందిన రైతుల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |

| క్ర.సం. | మండలం | పంచాయితీ | రైతు పేరు | సామాజిక స్థాయి (ఎస్సీ, ఎస్టీ, బిసి, మిగిలిన వారు) | గడ్డి విత్తన రకం | కేజీలలో పరిమాణం |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |

| క్ర.సం. | సాగుభూమి ఎకరాలు | ప్రాజెక్టు వాటా (85 శాతం)రూ.ల్లో | లబ్ధిదారుల వాటా (15 శాతం) రూ.ల్లో | లబ్ధిదారుని సంతకం | ఎఫ్‌పిఓ సంతకం |
|---|---|---|---|---|---|
| | 8 | 9 | 10 | 11 | 12 |

* ఎఫ్‌పిఓలు అందరూ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి. ఆచరణలో ఏమైనా తేడాలు ఎదురైతే ఎస్‌పిఎంయు/ డిపిఎంయు దృష్టికి తీసుకు రావాలి.
* సంస్థలకు ఇండెంట్లు ఉంచటం, సేకరణ, పంపిణీ చెల్లింపులలో ఎల్‌ఎఫ్‌ఏలు ఎఫ్‌పిఓలకు సహకరించాలి.

◆ ◆ ◆